**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**Telangana State Committee**

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 19.04.2021

# దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన మోడీ ఆర్థిక విధానాలు

మోడీ ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ కుదేలై జీడీపి పడిపోయింది. కోవిడ్ వలన ఆర్థిక వ్యవస్థకు కొన్ని అటంకాలు ఏర్పడినా మొత్తం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నానికి మోడీ ఆర్థిక విధానాలే కారణమని దేశ, విదేశీ ఆర్థిక వేత్తలు ఘోషిస్తున్నా మోడీచెవికెక్కడం లేదు. ఇప్పటికైనా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనం తెచ్చి ఒక్కొక్క పేద కుటుంబానికి రు.15లు వేస్తానన్నారు. జీరో అక్కౌంట్‌లు తెరిపించి వారికి సహాయం చేస్తామని చెప్పారు. నోట్లరద్దు, జిఎస్టీతో ఆర్థిక వ్యవస్థ లోపభూయిష్టంగా మారి 2017 నుండి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థమై నిరుద్యోగం పెరుగుదల, ఉపాధి అవకాశాలు తగ్గడం జరిగింది. మరో ప్రక్క కార్పొరేట్ల అనుకూల నినాదాలతో బ్యాంకులకు ఎగవేత దారులపై చర్యలు తీసుకోకపోవడం, వారు ఎగ్గొట్టిన బ్యాంకు రుణాలు రు.7లక్షల కోట్లు దాటడంతో బడ్జెట్‌ల నుండి బ్యాంకులను కాపాడటానికి రు.2.10లక్షల కోట్లు కేటాయించాల్సిన పరిస్థితి. మరోప్రక్క బ్యాంకులను కుదించడం, ప్రయివేటీకరించడంతో పేద, మధ్య తరగతి ప్రజానీకానికి బ్యాంకు రుణాలు దొరకక ప్రజలలో నగదు చెలామణీ తగ్గింది. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలను ఆదుకోవడంలో తగిన విధంగా వ్యవహరించక పోవడంతో దేశంలో 10 కోట్ల మంది ఈ రెండు సంవత్సరాలలో ఉపాధి కోల్పోయారు. మరో ప్రక్క ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి లక్షల కోట్లతో ఖజానా నింపుకున్నది. డీజిల్, పెట్రోల్ ధరల పెంపు వలన దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. జీడీపి రెండంకెలు దాటుతుందని ప్రకటిస్తే అది మైనస్ 7శాతానికి పడిపోయింది. కరోనా కాలంలో వ్యవసాయ రంగం ఒక్కటే +3.5శాతం జీడీపీలో వుండినది. ఆర్థిక వ్యవస్థ సరికాక పోవడం కోవిడ్ 2వ దశ కొనసాగడం, ఈ సంవత్సరం కూడా ఒక అంకె లోపే జీడిపీ వుండి 2020 నాటి స్థితికి చేరుతుంది. ఎరువుల ధరలు 50శాతం పెంపుదలకు ఆదేశించారు. ఇది రైతుల మీద పిడుగుపాటు. ఈ రంగం కూడా ప్రమాదంలో పడుతుంది. ఈ పరిస్థితిని దేశ ఆర్థిక వేత్తలు చెప్తున్నా మోడీకి చెవికెక్కడం లేదు. దీనికి విరుగుడుగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణే మార్గమని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలే దేశ మౌలికరంగం కీలక రంగాల అభివృద్ధికి తోడ్పడుతుండె. వాటిలో విదేశీ పెట్టుబడుల (ఎఫ్‌డిఐ)కు అనుమతి ఇవ్వడం వల్ల మరొక తరహాలో దేశాన్ని దోచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ప్రచారం స్వదేశీ, ఆచరణ విదేశీగా మోడీ గారి పాలన వుంది. కరోనాను అరికట్టడంలో కేంద్రం వైఫల్యం కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా రాష్ట్రాలకు ఇవ్వాల్సిన గ్రాంట్లు, పన్నుల వాటాలను కుదించి రాష్ట్రాలకు నిధులు ఇవ్వకుండా తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. విభజన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదు. గ్రాట్ ఇన్ ఎయిడ్ కోరిన దాంట్లో 50శాతం ఇస్తూ మిగతావి కోత పెడ్తున్నారు. జీఎస్టీ పరిహారాన్ని 5 సంవత్సరాలు ఇవ్వాల్సిందిపోయి రుణాలు తెచ్చుకోమంటున్నారు. పన్నుల వాటాలో కోతలు పెట్టి రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలు మానుకోవాలి. నిరుద్యోగ నిర్మూలన, సంపన్నుల పేదల మధ్యన అంతరాలు తగ్గించి, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలి. తెలంగాణకు ఇవ్వవలసిన విభజన హామీలు, రావాల్సిన గ్రాంట్లు, తక్కువ ఇచ్చిన పన్నుల వాటా, మరియు జీఎస్టీ పరిహారాన్ని వెంటనే ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**

**రాష్ట్ర కార్యదర్శి**